
అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న టీ. ప్రేమ్‌గౌడ్, తదితరులు


గౌలిదొడ్డిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి , తదితరులు


ఖానాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహాకి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, నర్సింహా తదితరులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

మైలార్‌దేవ్‌పల్లి: దేశానికి దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యాక్షురాలు అబ్బేసి సదాలక్ష్మి అన్నారు. బుధవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధి లోని పల్లెచెరువు చౌరస్తాలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంబేడ్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, శ్రీలత, ఏసమ్మ, అనుసుయా, ప్రమీల, లలితా, అమృతా, స్వరూప, దేవి, శేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మణికొండ: రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలోని విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అంబేడ్కర్ సంఘం నాయకులు బుధవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖయాదగిరి, ఖానాపూర్ కౌన్సిలర్ జి.అమరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ మన దేశానికి వచ్చిన స్వాతంత్ర్యం సార్ధకత కావాలంటే ఉన్నతమైన రాజ్యాంగం అవసరమని భావించి దాన్ని రచించే కమిటీ చైర్మన్‌గా అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. దళిత సమాజ ఉన్నతికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అడుగుజాడల్లో యువత నడువాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టీ. ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, ప్రవీణ్ ,గట్టయ్య, జగదీష్, సనాఉల్లా, పి. శేఖర్, జగన్, నరేష్, బాస శ్రీనివాస్, మధుచారి, మహేష్, యంజాల శేఖర్, నాని తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సదాలక్ష్మి, తదితరులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పలుగుచెరువు మహేష్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్పొరేటర్లు అర్చన జయప్రకాశ్, మొంగ్ర సంగీత గౌరీశంకర్, తోకల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుగుచెరువు మహేష్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ప్రథముడు అందరి జీవితాలకు వెలుగులు నింపి గొప్ప జీవితాన్ని ఇచ్చిన మహా నాయకుడని, పేద బడుగు బలహీన వర్గాల జీవితాన్ని దిశ, నిర్దేశాన్ని చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. జయంతి ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జీవన్‌దాస్, ముఖ్య సలహాదారులు వనం నర్సింహామాదిగ, పోతురాజు యాదయ్య, క్యాసారం శంకర్‌రావు, కోరని బాలరాజు, డేవిడ్, జాన్‌పాల్, మాజీ అధ్యక్షులు జోగి రవి, పంబల రాజు, నాయకులు కోరని సదానందం , బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బొక్క బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, వై.శ్రీధర్, కోలన్ సుభాష్‌రెడ్డి, రగడంపల్లి శ్రవణ్ కుమార్, మల్లేష్‌యాదవ్, ప్రీతం ఉమారెడ్డి, బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు


సబితా ఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రాజేంద్రనగర్: మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆమెను కలసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ విద్యా దినోత్సవం



స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్


స్టాల్స్‌ను చూస్తున్న విద్యార్థులు

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాలలో భారత మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతిని పరస్కరించుకుని వ్యవసాయ విద్యా దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వ్యవసాయనికి సంబందించిన పలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌ను వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ప్రొఫెసర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటరమణ, వి అనిత, జమునారాణి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10న రెడ్డి కార్తీక వనభోజనాలు


మణికొండలో జరిగిన రెడ్డి సంఘం సమావేశం

మణికొండ: మణికొండ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కార్తీక వనబోజనాలను నిర్వహించనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రెడ్డీల ఐక్యత, వారి అభివృద్ధి, సంక్షేమానికి సంఘం పూర్తి స్థాయిలో కృషి చేయాలని నిర్ణయించామన్నారు. 10వ తేదీన నార్సింగిలోని కేవీఎంఆర్ గార్డన్‌లో వనబోజనాల కార్యక్రమం ఉంటుందని, రెడ్డిలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార ఏర్పాట్ల పరిశీలన


ప్రమాణస్వీకార ఏర్పాట్లలో నిమగ్నమైన శంషాబాద్ కాంగ్రెస్ నేతలు

శంషాబాద్: తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా గురువారం ఎల్బీ స్టేడియంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం ఏర్పాట్లలో శంషాబాద్ కాంగ్రెస్ కీలక నేతలు తలమునకలయ్యారు. పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.సంజయ్ యాదవ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ్ తదితరులు దగ్గరుండి పనులు పరిశీలించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సెల్‌ఫోన్లు దొంగలించిన యువకులకు జైలు శిక్ష


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు, స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు

అత్తాపూర్: సులబంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో సెల్‌ఫోన్ల దొంగతానికి పాల్పడిన ఇద్దరు యువకులకు జైలు శిక్ష పడింది. అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.నరసింహ తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ మహమూద్‌నగర్ ప్రాంతానికి చెందిన నూరుల్లా హుస్సేన్ (25), అంజద్ ఖాన్ (21)లలో ఒకరు ఆటో డ్రైవర్‌గా మరోకరు ఏసీ మెకానిక్‌గా పని చేస్తున్నారు. కాగా ఈ నెల 3వ తేదీన మహ్మద్ జావేద్ ఏర్పాటు చేసుకున్న సెల్‌ఫోన్ల దుకాణంలో ఇద్దరు కలిసి 50 సెల్‌ఫోన్లను దొంగలించారు. దీనిపై మహ్మద్ జావేద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి దొంగలించిన సెల్‌ఫోన్లను మొత్తం రీకవరి చేసి, వారిని అరెస్ట్ చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

త్వరలో మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం


బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయం

బండ్లగూడ: నూతనంగా నిర్మాణం చేపట్టిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ పనులను కమిషనర్ శరత్‌చంద్ర అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. 7.73 కోట్ల వ్యయంతో కిస్మత్‌పూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 181లో 2.17 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన భవనం నిర్మాణ స్థలం విషయంలో న్యాయపరమైన చిక్కులు రావడంతో కొంత జాప్యం జరిగింది. అందరూ ఎదురు చూస్తున్న శాశ్వత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనాన్ని అధునాతన పద్ధతిలో పనులు పూర్తి చేసి అతి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ వర్ధంతిలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహా పరినిర్వాణ్ దివస్

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మహా పరినిర్వాణ్ దివస్‌ను నిర్వహించారు. పరిపాలనా భవనంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

అంబేడ్కర్ వర్ధంతి వేడుకల్లో భాగంగా..